
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :20 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం జులై 15, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్




**నల్గొండ,జూలై 14(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూర తుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ మిగతాది 2లో...




## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

**కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు**

**న్యూఢిల్లీ,14(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలంది స్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును మిగతాది 2లో...

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

- 16న జరిగే సమావేశంపై కసరత్తు






# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

**కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం**

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

**న్యూఢిల్లీ,జూలై 14(తెలుగు వెలుగు):** రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్న ర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితు లయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగి యడంతో ఆయన స్థానంలో మిగతాది 2లో...

## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు




## బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తడి తెండి




- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



**ఖమ్మం,జూలై 14(తెలుగు వెలుగు):** కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూ ల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలం పైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డు కోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజ మెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకు ంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటిం చారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, మిగతాది 2లో...

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

- ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరిక

**న్యూఢిల్లీ,జూలై 14(తెలుగు వెలుగు):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవి ద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేడ్కర్ -రాజ్యాంగ సభ భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

(మొదటి పేజీ తరువాయి)

కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. కాంగ్రెస్ వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్దాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

**హైదరాబాద్, జూలై 14(తెలుగు వెలుగు):** కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్న ది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

## - 16న జరిగే సమావేశంపై కసరత్తు



**హైదరాబాద్, జూలై 14(తెలుగు వెలుగు):** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్విని యోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటా ల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు




**హైదరాబాద్, జూలై 14(తెలుగు వెలుగు):** ప్రభుత్వ పెద్దలపై తీన్మార్ మల్లన్న విమర్శలు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కవితకు మద్దతు తెలిపి తననే విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ ములాకత్ కావడం అని స్పష్టమవుతుందన్నారు. మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు పనిచేస్తున్నాడని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బిసి కమిషన్ సైతం స్పందించిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి తెండి

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్



**హైదరాబాద్, జూలై 14(తెలుగు వెలుగు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రిజర్వేషన్లపై భాజపా నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణలో కులగణన చూసిన తర్వాతే కేంద్రం కళ్లు తెరిచింది. రాష్ట్ర ఒత్తిడితోనే కేంద్రం జనగణనతో పాటు కులగణనను ప్రకటించిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.



జిన్నారం మండలం లోని మంగంపేట గ్రామ ప్రజలు ఈరోజు జిల్లా సంగారెడ్డి కలెక్టర్ గారిని కలిసి గ్రామంలోని బెస్ట్ వెంచర్ యజమాన్యం గారు చేస్తున్న అక్రమల పైన జిల్లా కలెక్టర్ గారికి ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎస్సైను కలిసిన గౌడ సంఘ సభ్యులు





(ఏర్గట్ల మండలం) ఏ ర్గట్ల మండలంలోని తాళ్ళా రాంపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇటీవల ఏర్గట్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రత విషయం లో తమ సహకారం ఉంటుందని ఎస్సైకి తెలిపారు. మాజీ సర్పంచ్ రామ గౌడ్, మాజీ ఎంపీటిసి సభ్యుడు దిబ్బ సుదర్శన్, గౌడ సంఘ సభ్యులు ఎంగాలి గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఆందోల్ నియోజక వర్గ సమన్వయ కర్తలు పీసీసీ అధ్యక్షులుతో గాంధీ భవన్‌లో సమావేశం



**హైదరాబాద్ జూలై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జేపీటీసీలు etc. లను 100% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, దానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటర్లను ప్రజల్లోకి తీసుకుపోవాలని తదితర అంశాల గురుంచి చర్చించడం జరిగింది.ఇందులో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య , రాయికోడ్ ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి , వాట్పల్లి ఏఎంసి చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి మునిపల్లి మండల అధ్యక్షులు సతీష్ కుమార్ , రాయికోడ్ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు , టేక్మాల్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ , రేగోడ్ మండల అధ్యక్షులు దిగంబర్ రావు, పీసీసీ సభ్యులు కిషన్, మునిపల్లి మండల మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి , మాజీ జేపీటీసీ యాదగిరి మాజీ జేపీటీసీ రాజేందర్ , మరియు ఆందోల్ నియోజక వర్గ ముఖ్య నాయకులు సమన్వయ కర్తలు పాల్గొనడం జరిగింది.

## రాళ్లకత్వ గ్రామంలో ఘనంగా బోనాల వేడుకలు



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరిపారు. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు, జాతర, డప్పుల వాద్యం, మహిళల బోనాల ఊరేగింపు భక్తి పారవశ్యాన్ని నెలకొల్పాయి. ముఖ్య అతిథులుగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కే. ప్రభాకర్ హాజరైనారు. ప్రభాకర్ రెడ్డి, ఖదీర్, నరేందర్, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ, రామకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, పాపయ్య, ఆంజనేయులు,మహేష్ ,నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బావిలాల గ్రామంలో హెల్త్ క్యాంపును ప్రారంభించిన గడ్డపోతారం కమిషనర్ వెంకటరత్నమయ్య మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్






**జిన్నారం :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ వావిలాల గ్రామంలో మెడిసిటీ హాస్పటల్ యాజమాన్య సౌజన్యంతో హెల్త్ క్యాంప్ ను గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నమయ్య . జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కలిసి గడ్డపోతారు మున్సిపాలిటీ వావిలాల గ్రామంలో ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యంగా మెడిసిటీ యాజమాన్యానికి గడ్డపోతారు మున్సిపాలిటీలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆరోగ్యపరమైన సూచనలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సహాయపడుతుందని అన్నారు గ్రామంలో వృద్ధులు మహిళలు యువకులు ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యపరమైన అనారోగ్యపరమైన ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడిసిటీ హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా ఈ రోజుల్లో చాలామందికి అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని హాస్పటల్ కు వెళ్లలేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని అలాంటి సమయంలో మెడిసిటీ యాజమాన్యం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు ఇలాగే ఉమ్మడి జిన్నారం మండలం లోని మున్సిపాలిటీలు అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలను ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూడాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో మెడిసిటీ హెల్త్ క్యాంప్ సిబ్బంది నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నిర్బంధాలు మధ్య పండుగలు జరపడం సరికాదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్






**సికింద్రాబాద్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్ )జూలై 14** నిర్బంధాల మధ్య పండుగలు జరపడం సరికాదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన సికింద్రాబాద్ లోని మహంకాళి ఆలయ వద్ద పర్యటించారు. ఆదివారం బోనాల సందర్భంగా అమ్మవారి దర్శనం సమయంలో భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులను పలువురు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మీడియా తో మాట్లాడుతూ నిర్బంధాల మధ్య పండుగలు, జాతర లను నిర్వహించడం వలన భక్తులు ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. భక్తులు సంతోషంగా భక్తి శ్రద్ధలతో పండుగలు జరుపుకునేలా స్వేచ్ఛా యుత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుండి భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా బోనాల ఉత్సవాలను ఘనంగా, సంతోషంగా జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేస్తూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గంటల తరబడి భక్తులను దర్శనం కోసం వెళ్లకుండా అడ్డుకోవడం, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అమ్మవారికి తొలిపూజ, హారతిని కూడా సకాలంలో నిర్వహించకపోవడాన్ని తప్పుపట్టారు. అమ్మవారి దర్శనం, బోనాల సమర్పించేందుకు లక్షలాది మంది భక్తులు వస్తారని, వారు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వం పై ఉందన్నారు. జాతర నిర్వహణ, ఏర్పాట్లలో భాగస్వాములైన దేవాదాయ, పోలీసు, ట్రాఫిక్, జిహెచ్ఎంసి రెవెన్యూ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, హెల్త్ తదితర శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులకు సేవలందించిన వాలంటీర్ లు, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, మహేష్ యాదవ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## పాము కాటుకు మరణించిన కుటుంబాన్ని ఆర్థిక సాయం

- కూతురు పెళ్ళికి 20000 నగదును ఆర్థిక సాయం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహ గౌడ్




**సంగారెడ్డి జిల్లా జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** మునిపల్లి మండలం కంకోల్ గ్రామ వ్యక్తి ఎండి రషీద్ గత నాలుగు సంవత్సరాలు క్రితం పాము కాటుకు మరణించడంత ఈ విషయం ఎండి ముఖిమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహ గౌడ్ దృష్టి తీసుకపోవడం తో నరసింహ గౌడ్ వెంటనే తన మంచి మనుసుతో స్పందించి ఎండి రషీద్ కూతురు పెళ్ళికి 20000 నగదును ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఎక్స్ జెడ్పిటిసి శ్రీశైలంస్వామి, మోఖీం, రమేష్, సూర్యాపేట శేఖర్,గౌస్ భాయ్,చాంద్ పాషా,హైమ్మద్ హుస్సేన్, ఖలీల్ భాయ్, బుదేర రహీమ్, లడ్డు.. తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

- కలిసి కట్టుగా ముందుకు నడవండి.. • స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి.. • రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్... • మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం.. • పాల్గొన్న నీలం మధు ముదిరాజ్...





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీపీసీసీ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్, జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అంతా విభేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పనితీరు ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని తెల్చి చెప్పారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని భీమా వ్యక్తం చేశారు..

## మర్పల్లి కేజీబీవీ ఎస్‌హెచ్ఓనీ వీధుల నుండి తొలగించాలి

- కేజిబివి హాస్టల్‌ను సందర్శించిన SFI జిల్లా ఉపాధ్యక్షుడు తేజ




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 14 తెలుగు వెలుగు :**మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ హాస్టల్ విద్యార్థులు సరైన ఆహారం అందించడం లేదని ధర్నా చేసిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి విద్యార్థులు వారి తల్లి తండ్రులతో మాట్లాడారు తర్వాత మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం,అందించాలని ,విద్యార్థులకు అందించవలసిన అల్పాహారం,గుడ్లు అందించడం లేదని ,విద్యార్థులతో నే పనులు చేయిస్తున్నారని అడిగిన విద్యార్థులకు అసభ్యకరంగా తిడుతూ బయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అక్కడ ఉన్న ఎస్ హెచ్ ఓ ఇష్టా రాజ్యాన్ని నడుపుతుంది ప్రిన్సిపాల్ కూడా విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల కోసం పంపిన బియ్యని సైతం తమ ఇంటికి తీసుకెళ్తున్నారని విద్యార్థులు ఆరోపించారు ,సంగ్షేమ హాస్టలు లో ఇలాంటి ఎన్ని సంఘటనలు జరిగినా ప్రభుత్వం విద్యాధికారులు పట్టించు కోక పోవడం సిగ్గు చేటు , విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని గుడ్లు అల్పాహారం సరైన విధంగా ఇవ్వాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన ఎస్ హెచ్ ఓ ని వెంటనే విధులను తొలగించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అభిషేక్, రవి సిద్దు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 తెలుగు వెలుగు :**సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణి లో 126 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు సమయ పాలనపాటించాలని,తెలిపారు.ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 126 దరఖాస్తులు రాగా అందులో కలెక్టరేట్ సెక్షన్లలకు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ఆర్ డి ఓ వాసుచంద్ర , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 76 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు .జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవిక యౌజన ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి: పి . ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

- **వన మహొూత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తి చేయాలి**
- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి**
- **ఈనెల 14 నుండి 18 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు**
- **మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి**

**సంగారెడ్డి జిల్లా జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ,పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవీక యోజన కార్యక్రమం పై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించింది అన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు, నిర్మాణ కార్మికులు ,గృహ కార్మికులు, వ్యర్థ పదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు.టార్గెట్ ను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50% కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్ధిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు.జిల్లాలో వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమైందన్నారు.మొక్కలు నాటడానికి ఫిట్టింగ్ అండ్ ప్లాంటేషన్ సంబంధించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వన మహొూత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతి గృహాలను తనిఖీ చేయాలని సేఫ్టీకి సంబంధించి ఆహార నాణ్యతకు సంబంధించి విధిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వారంలో ఒకరోజు ప్రత్యేక అధికారులు కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహొూత్సవం సిద్ధం చేయాలన్నారు. ఈనెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు టు బిహెచ్కె గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్లతో గృహజ్యోతి దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి ,డిఆర్ఓ పద్మజరాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు


# ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని ప్రారంభించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సత్యనారాయణ చిట్టిబాబు



**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** జోగిపేట15 వ వార్డు కు సంబదించిన రామకోళ్ల గౌరీ %ఎ/శీ% రామకోళ్ల ఆంజయ్య లకు కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఇందిరమ్మ ఇండ్లు ఎ౼ ద:౼ క౼ ని ౧ ప్రారంభించడం దీనిని వెంటనే అమలు చేయడం పేద బడుగు బలహీన వర్గాలకు ఇల్లు కట్టుకోవాలన్నా కల నెరవేరింది 15 వ వార్డులో ముగ్గు పోయడం హౌసింగ్ డి ఈ మరియు ఏ ఈ మున్సిపల్ 15 వ వార్డు ఆఫీస్ ఇంచార్జీ కయోమోద్దీన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సత్యనారాయణ చిట్టిబాబు ఆత్మ కమిటి డైరెక్టర్ ఖాలేదు మైనార్టీ నాయకులు చోటు మియా ఇతర వార్డులకు సంబంధించిన ఆఫీస్ ఇంచార్జీ లు పాల్గొన్నారు

# నేతాజీ నగర్ కాలనీలో ఆదివారం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లి బోనాల జాతర

- **బేరి రామచంద్ర యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు**



నేతాజీ నగర్ కాలనీలో జులై 20వ తేదీ ఆదివారం నాడు శ్రీ భగవతీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నేతాజీ నగర్ కాలనీలో ఉన్న ప్రతి ఇంటి నుండి రెండు బోనాలు ఒకటి రేణుక ఎల్లమ్మ తల్లికి రెండవది నల్ల పోచమ్మ తల్లికి సమర్పించుకోవాలని తెలిపారు. స్వయంభుగా వెలసిన శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లులకు మనస్ఫూర్తిగా నియమనిష్ఠలతో బోనాలు సమర్పించుకొని ఆ దేవతల కరుణ కృపా కటాక్షాలు పొందాలని అన్నారు. ఆ తల్లి కృపకు మీరు పాత్రులైతే విద్యావంతులవుతారు ఆరోగ్యవంతులవుతారు వృత్తులపరంగా అభివృద్ధి చెందుతారు పాడిపంటలు ఘనంగా పండుతాయి వ్యాపారం అంతకంతకు అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కాలనీలో ఉన్న ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ తల్లి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఆలయ కమిటీ సమావేశంలో పాల్గొన్న కాలనీ పెద్దలు, మహిళా సోదరీమణులు మరియు యువజన నాయకులు ఇట్లు ఆలయ కమిటీ సభ్యులు కే నరసింహ యాదవ్ రవి నాయక్, రాయుడు, జయ రెడ్డి, రాధారాన్ రెడ్డి, లాల్ రెడ్డి, అన్నదొర ప్రసాద్ చారి, అంజిరెడ్డి, గంగమ్మ, సత్తెమ్మ, మనీ మేఘమాల, రాములు నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, దశరథ్ నాయక్, గణేష్ నాయక్, రాజు నాయక్, విట్టల్ నాయక్, డీజే భువన్, లవణాచారి, అశోక్,భేరి రామచందర్ యాదవ్

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం..

- **ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన.. జిల్లా ఎస్పీ..**
- **ఫిర్యాది సమస్యలను ఓపిగ్గా విని వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపిగకగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకే పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# గాంధీ భావన్ లో రవాణా శాఖ మంత్రి పొన్నాం. పభాకర్ అధ్యక్షతన జరిగిన మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఎ.చంద్రశేఖర్



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 14:** ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారిగా మంత్రి పొన్నాం.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం జరిగింది..ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా మోసిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మరియు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమా కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసే విధంగా పార్టీని బలోపేతం చేయాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు.అనంతరం మాజీ మంత్రి డా చంద్రశేఖర్ మరియు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని శాలువతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే. సంజీవ రెడ్డి గారు, ఫిషరీస్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టు.సాయి కుమార్ మండల అధ్యక్షుడు హన్మంత్ రావ్ పాటిల్ రామ లింగారెడ్డి మాక్సూద్ అహ్మద్ పట్టణ అధ్యక్షుడు కండేం.నర్సింలు కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు.ముర్జల.విష్ణువర్ధన్ రెడ్డి.మరియు తదితరులు పాల్గొన్నారు..

# 100వ వారం పూర్తి చేసుకున్న పీఎంకే ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం




**సంగారెడ్డి జిల్లా జులై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలోని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం నేటికీ 100వ వారం పూర్తి చేసుకుంది, జిల్లా నలుమూల నుండి వివిధ సమస్యలతో సంగారెడ్డి జిల్లా కేంద్రమైన ప్రభుత్వాసుపత్రికి ప్రజలు వస్తూ ఉంటారు వారిని దృష్టిలో పెట్టుకొని. శ్రీ పట్నం మాణిక్యం (డిసిసిబి వైస్ చైర్మన్) మరియు (పిఎంకె ఫౌండేషన్ చైర్మన్) శ్రీ పట్నం రవితేజ తమ సొంత నిధులతో పేద ప్రజలకు స్వచ్ఛందంగా అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా 100వ వారం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ పేద ప్రజల కడుపు నింపుతున్న పట్నం మాణిక్యం ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆస్పత్రి సూపర్డెంట్ ని మరియు వారి సిబ్బందిని పిఎంకె టీం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలోని పిఎంకె సభ్యులు,టిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై ఎమ్మెల్యే ఆరా...



**సంగారెడ్డి జిల్లా జూలై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పబ్లిక్ హెల్త్ (ఈ ఈ) ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు... టీ యు ఎఫ్ ఐ డిసి నిధుల ద్వారాసంగారెడ్డి ,సదాశివపేటలో చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షించారు ...అమృత్ జల పథకం పనులను. .. పెండింగ్ పనులపై ఆరా తీశారు... సంగారెడ్డి పట్టణానికి 44 కోట్ల రూపాయలతో అలాగే సదాశివపేట 8.5 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకం ద్వారా మంజూరైన పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు... పెండింగ్ లో ఉన్న 9 పనులపై ఎస్ ఈ తో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పెండింగ్ పనులు పూర్తి చేయడానికి కృషి చేయాలని సూచించారు... సమీక్షలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కృష్ణ మోహన్ తదితరులు ఉన్నారు..



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజె -ఐజేయూతెలుగు వెలుగు (తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్) అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
మంగళవారం, 15 జులై 2025



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..
# కలిసి కట్టుగా ముందుకు నడవండి..

- స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి..
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...
- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం..





**సదాశివపేట జూలై 14 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈ రోజు గాందీ భవన్ లో బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..కలిసి కట్టుగా ముందుకు నడవండి..స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి.మంత్రి పొన్నం ప్రభాకర్...మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీపీసీసీ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్, జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అంతా విభేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పనితీరు ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని తెల్చి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకు ంటుందని దీమా వ్యక్తం చేశారు..ఇట్టి కార్యక్రమం లో సదా శివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ దయాకర్ గారు పాల్గొనడం జరిగింది

## మాజీ సర్పంచ్ జగదీశ్వర్‌ను పరామర్శించిన TGIDC మాజీ చైర్మన్ తన్వీర్



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 14:** ఝరాసంగం మండల కేంద్రం లోని ఝరాసంగం తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర్ ను పరామర్శించిన తెలంగాణ ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ తన్వీర సర్పంచ్ అనారోగ్యం తో బాధపడుతూ అస్పత్రి లో చేరి ఇటీవల తన సొంత గ్రామమైన జర సంఘం కి వచ్చిన సందర్భంగా ఆయనను పరామర్శించిన మహమ్మద్ తన్వీర్ ఆయనతోపాటు కక్కర్వాడ మాజీ సర్పంచ్ జగన్ జర సంఘం టిఆర్ఎస్ యువ నాయకులు సద్దాం తదితరులు ఉన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు

**రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు**
**మనువాద విధానాలతో సామాజిక న్యాయం సమాధి**
**వికారాబాద్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులలో**
**కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు**
**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్లి మల్కాయా**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 తెలుగు వెలుగు** :సోమవారం వికారాబాద్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ వికారాబాద్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ క్లాసులకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.కుల సమస్య వర్గ దృక్పథం అనే అంశం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు క్లాసు బోధించారు ఆయన మాట్లాడుతూబీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపైన క్రూరమైన దౌర్జన్యాలు,దాడులు పెరిగిపోతున్నాయనిఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. రాజ్యాంగంలోనీ సెక్యులరిజం సోషలిజం అనే పదాలు తొలగించాలని వ్యాఖ్యానించడం, రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలలో అంతర్భాగమని చెప్పారు.ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భారత రాజ్యాంగం విదేశాల నుంచి దిగుమతి చేయబడిందని తమ ప్రాచీన భారత రాజ్యాంగం అంటే మనుస్మృతి చాతుర్వర్ణ వ్యవస్థ అని ఆర్ఎస్ఎస్ బిజెపి భావిస్తుందన్నారు. తద్వారా మనుషుల మధ్య అంతరాలు కులాల వారీగా హెచ్చుతగ్గులు మహిళల అణిచివేత వంటి అమానుష చర్యలు అమలుచేయాలనుకుంటుందన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను లేకుండా చేసి మత రాజ్యాంగ మార్చాలని కుట్ర చేస్తుందన్నారు. సెక్యులరిజం, సోషలిజం అనే పదాలు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని అర్ధిక అంతరాలు తొలగించాలని ఉందని అదే సోషలిజం అని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25 ప్రకారంగా మతం వ్యక్తిగత విశ్వాసమని మతాన్ని దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు కానీ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రతిరోజు మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. ఈ తరుణంలో సెక్యులర్, ప్రజాస్వామిక విలువలను కాపాడాలన్నారు.దేశ సమైక్యత సమగ్రతల కోసం నేటి యువతరం రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గో గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు.అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు.గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకితీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు.ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు.78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా కేంద్ర బిజెపి సర్కార్ సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు రాజ్యాంగ హక్కులు కాలరాసే విధంగా బిజెపి మనువాద విధానాలు ఉన్నాయని చెప్పారు.రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ నేటి సామాజిక శక్తులకు కర్తవ్యం అని పిలుపునిచ్చారు. సాయంత్రం ఆర్థిక దోపిడీ మూలాలు అంశంపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం శోభన్ క్లాసు బోధించారు.ఈ క్లాసులలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు మహిపాల్ అధ్యక్షులు నవీన్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, బ్యాగారి మొగుళప్ప,మంతటి సురేష్, పకీరప్ప, హన్మంతు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన సిఐ సుమంత్



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి సిఐ సుమంత్ హెల్మెట్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి డ్రైవ్ లో భాగంగా హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనాలను గుర్తించి వారికి అవగాహన కల్పించారు. సోమవారం అనపర్తి ఐ ఎల్ టి డి జంక్షన్ వద్ద సిఐ సుమంత్, ఎస్ఐ శ్రీను నాయక్ డ్రైవ్ లో భాగంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాల నడుపుతున్న వారి గుర్తించి, ఆపి హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను స్వయంగా వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ఎంతో ఉపయోగమో, ధరించకపోతే ఎలాంటి నష్టం జరుగుతుందో వాహనదారులకు సిఐ సుమంత్ వివరంగా తెలిపారు. ఈ డ్రైవ్ లో కొంతమంది హెల్మెట్ ధరించకపోవడానికి గల కారణాలు సీఐ, ఎస్ ఐ అడిగి తెలుసుకుని హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు తెలిపారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకూడదు: ఎస్ఐ రవిచంద్ర కుమార్

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, బిక్కవోలు):**ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి చెడు కార్యకలాపాలకు గురికాకుండా భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని డ్రగ్స్, సిగరెట్, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు విద్యార్థుల దూరంగా ఉండాలని అదే విధంగా మొబైల్ ఫోన్ ముఖ్యమైనప్పుడు మాత్రమే వినియోగించాలని బిక్కవోలు ఎస్ఐ రవిచంద్ర కుమార్ అన్నారు.సోమవారం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జెడ్పి హై స్కూల్ విద్యార్థులకు బిక్కవోలు రక్షణ శాఖ ఆధ్వర్యంలో నైతిక విలువలపై అవగాహన సదస్సు ప్రదానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎస్ఐ రవిచంద్ర కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎవరైనా పాఠశాల లేదా వెలుపల శాంతిభద్రతలకు వికాసం కలిగిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థులు అలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడానికి ఇలాంటి నైతిక విలువలతో కూడిన అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని ఇటువంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన బిక్కవోలు పోలీస్ శాఖకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు, కర్రి వీర్రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారంపూడి యువ రాజారెడ్డి, జక్క వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.







# దోచుకున్నోడికి దోచుకున్నంత..

- అక్రమంగా భూమిని ఆక్రమించుకోవడానికి రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

**వికారాబాద్ జిల్లా ప్రతినిది జూలై 14 తెలుగు వెలుగు:**వికారాబాద్ జిల్లా సిద్దులూరు పాయగ లోని భూమి సర్వే నెంబర్ 176 లోని రైతుల భూములను అక్రమ లాకొని దందలకు తెరలేపారు కొందరు భూ భకాసురులు. కోటలగూడెం గ్రామానికి చెందిన రైతుల భూముల్లో కొందరు వ్యక్తులు మట్టి దందాకు పాల్పడుతున్నారు.అంతటితో ఆగకుండా అక్రమ కట్టడాలకు సైతం తెరలేపారు. హైదరాబాద్ నుండి వచ్చిన జగన్ మోహన్ రావు, సుందరి,భారతి వారితోపాటు కొటాల గూడెం రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూదవత్ రమేష్ నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులు కలసి దౌర్జన్యంగా మా యొక్క ఎస్సీ ఎస్టీ భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగినవారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. మీకు దిక్కున చోటు చెప్పుకోండి, మీ భూమి మాకు ఇవ్వకపోతే మిమ్మల్ని చంపేస్తాం అని బెదిరిస్తున్నారు. దయచేసి వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వంక కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.అయితే ఇదే అదునుగా భావించిన కొందరు రియల్టర్లది ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. తమ భూములు కాపాడాలని ఇదే విషయమై స్థానిక రైతులు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీని ఆ సర్వే నెంబర్ లో రియల్టర్ల ఆగడాలు మాత్రం ఆగడం పోవడంతో అధికారుల చేతివాటం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారిపై చర్యలు తీసుకొని మా భూములు ఆక్రమణకు గురికాకుండా న్యాయం చేసి మా ప్రాణాలు కాపాడండి అన్ని కలెక్టరేట్లో కొటాల గూడెం గ్రామస్తులు వి నరహరి, నర్సింలు,మూడవత్ పరశురాం, పగిడాల బాలరాజ్, పగిడాల శంకరయ్య, కలసి వినతిపత్రం ఇచ్చారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# పార్కింగ్‌కు లేకుండా జాతీయ రహదారి కబ్జాలు...!!




- పుట్ పాత్ వ్యాపారాల వద్ద నెల వారి మాముళ్లు ఎవరికి... వారు ఎవరు...?
- జిహెచ్ఎంసి ఆదాయానికి గండి...
- టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించరు ...ట్రాఫిక్ పోలీ పట్టించుకోరు...













**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** చందానగర్ సర్కిల్ పరిధిలో గల 65 వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఫుట్ పాత్ లు కబ్జా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. వాహనాదారులకు, పాదాచారులకు ఎన్ని ఇబ్బందులు కలిగిన ఫుట్ పాత్ పై కబ్జాలను తొలగించడంలో ఇటు ట్రాఫిక్ పోలీసులు, అటు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవసాదిస్తున్నారని హనాదారులు ఆరోపణ లు చేస్తున్నారు. మియాపూర్ నుండి బి హెచ్ ఈ ఎల్ వరకు ఇరువైపులా వద్ద ఫుట్ పాత్ ను కబ్జా చేసి యదేచ్ఛగా వీధి వ్యాపారాలు తమ వ్యాపారాలను నిర్విఘ్నంగా నిర్వహించడంతో షాపులకు వచ్చే , వాహనదారులు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. పార్కింగ్ చేయలేకుండా కార్లు ,ద్విచక్ర వా వాహనాలు పెట్టుకోకుండా కబ్జా చేసి డబ్బాలు వ్యాపార బండ్లు వేయడంతో రోడ్లపై వాహనాలు పెట్టి వెళు తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు, రోడ్డుపై వాహనాలు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది దీంతో పాటు ట్రాఫిక్ పోలీసులు వచ్చి చలాన్లు విధిస్తున్నారన్నారని. వీధి వ్యాపారాలు నిర్వహించడంతో రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేసి రోడ్డు జామ్ చేస్తున్నారని మండిపడుతున్నారు దీనివల్ల చాలా ఇబ్బందులు కలుగురున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం వేస్తున్నారు. గతంలో అనేక సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఫిర్యాదులు చేసిన తూతూ మంత్రంగా తొలగించి మరుసటి రోజు వ్యాపారులకు ఏర్పాటు చేసుకునేందుకు సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరికి స్థానికంగా కొంతమంది ప్రజా ప్రతినిధుల సహకారాలు, వసూలు చేసుకునే వారి నుండి పుష్కలంగా అండదండలు ఉన్నాయని అందువల్లనే రెచ్చిపోయి తొలగించిన వాటి స్థలం లోనే యధావిధిగా డబ్బాలను పెట్టుకొని లక్షల వ్యాపారాల వ్యాపారం కొనసాగిస్తున్నారని , ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఉదయం నుండి రాత్రి వరకు టిఫెన్ సెంటర్ గప్పుష్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పాన్ డబ్బాలు, టీ కోట్లు, గోలి సోడాలు, మిర్చి బజ్జి, పండ్ల బండ్లు, వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేసిన ఈ డబ్బాలను తొలగించకుండా మౌనం వహించడం వెనుక అంతర్వేమెమిటిదో ఉన్నత అధికారులకే తెలియాలి. గతంలో టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి అధికారులకు ఈ ఫుట్ పాత్ వ్యాపారుల నుండి నెలనెల కిరాయిలు వస్తాయని ఈ అక్రమ సంపాదన కోసమే సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ వ్యాపారులను పెంచి పోషిస్తున్నార నే ఆరోపణలు. వినవస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పారిశుద్ధ అధికారుల పై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కె చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి, ఉప కమిషనర్ శశిరేఖ రెడ్డి లు స్పందించి ఉన్న కబ్జాలను తొలగించి ప్రజలకు వాహనాలు పార్కింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సెల్లార్లు ఉన్నప్పటికీ ఆ ప్లేస్ లలో యజమానులు అద్దెలకిచ్చుకొని పార్కింగ్ లేకుండా వ్యాపారులకు ఇస్తు సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు అభిప్రా యపడుతున్నారు ఖాళీ ప్లేస్లలో సైతం అద్దెలకించుకొని లక్షల రూపాయలను స్థల యజమానులు పోగు చేసుకుంటున్నారని వాటిని కూడా తొలగించాలని ప్రజలు కోరుచున్నారు



## ముకుందవరం, గండ్రేడులో సుపరిపాలనలో తొలి అడుగు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** పెదపూడి మండలం గండ్రేడు, రంగంపేట మండలం ముకుందవరంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అనపర్తి టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రజలకు వివరించారు. సోమవారం 11 ఏళ్ల కాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలు మనోజ్ రెడ్డి అందించి, ప్రజలకు వివరించారు. ఏ ఏ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతెంత నిధులు ఖర్చు పెట్టారో వివరించారు. ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేషయ్యమ్మ కుటుంబ సభ్యులకు "మాజీ ఎమ్మెల్యే సత్తి" పరామర్శ

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల అనపర్తికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తేతల ఉపేంద్ర రెడ్డి అత్త కర్రి శేషయ్యమ్మ మృతి చెందారు. ఆమె మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం శేషయ్యమ్మ కుటుంబ సభ్యులను అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.




# కనిపించకుండా పోయి మూడు రోజులు అయిన ఇంకా వీడని ఆర్మీ జవాన్ నవీన్ మిస్టరీ

- నేను చనిపోతున్న అని స్నేహితులకు ఫోన్లో చెప్పినట్టు సమాచారం
- ఉద్యోగం ఒత్తిడి వల్లనే ఇలా చేశాడు అంటున్న స్నేహితులు
- శ్రీశైలం డ్యాం సమీపంలో కనిపించిన ఆర్మీ జవాన్ నవీన్ కారు
- శ్రీశైలం డ్యాంలో గాలించిన కూడా దొరకని జవాన్ ఆచూకీ
- ■శ్రీశైలంలోని పోలీస్ స్టేషన్లలో సిసి ఫుటేజీలు చూస్తున్నట్టు సమాచారం







**మరిపెడ జులై 14:** పూసల తండా కు చెందిన ఆర్మీ జవాన్ నవీన్ గత మూడు రోజుల నుండి కనిపించడం లేదు అయితే తను ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా ఫోన్లో తన స్నేహితులకు సన్నిహితులకు చెప్పినట్టు సమాచారం పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పూసల తండా కు చెందిన ఆర్మీ జవాన్ నవీన్ గత కొన్ని రోజులుగా ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువగా ఉంది అంటూ తన స్నేహితులకు బంధువులకు చెప్పినట్టు సమాచారం పని ఒత్తిడి వల్లనే తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు వారి సన్నిహితుల ద్వారా తెలుస్తుంది అయితే గత నెల తన భార్య ఆపరేషన్ కోసం ఢిల్లీ నుంచి తన స్వగ్రామానికి వచ్చిన నవీన్ తన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లి శాస్త్ర చికిత్స చేయించాడు ఈ నెల 11వ తారీఖున ఢిల్లీకి వెళ్లాల్సి ఉండి కారులో శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి వెళ్లాల్సిన నవీన్ అక్కడికి వెళ్లకుండా కుటుంబ సభ్యులకు ఒక్కసారిగా షాక్ ఇచ్చాడు కట్ చేస్తే ఫోన్ చేసి శ్రీశైలం వెళ్లి తాను చనిపోతున్నట్టు సమాచారం అందించాడు ఆ మాటతో కంగు తిన్న కుటుంబ సభ్యులు సన్నిహితులు బంధువులు వెంటనే హుటాహుటిన నవీన్ ని వెతుక్కుంటూ శ్రీశైలం బయలుదేరారు వారికి అక్కడ కార్లో సెల్ఫోన్ వదిలి వెళ్ళడం అలాగే అతడి కొన్ని ఐడి కార్డులు మరియు ఖాళీ మందు డబ్బా దొరికినట్టు తెలిపారు వారు శ్రీశైలం అడవి అంతా గాలించారు కానీ ఎక్కడ అతని ఆచూకీ లభించలేదు అన్నారు డ్యామ్ దగ్గర వాటర్ లో కూడా గజ ఈతగాళ్లతో వెతికించిన కూడా ఎలాంటి ఫలితం లేదు అన్నారు చివరిగా శ్రీశైలం పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో సిసి ఫుటేజ్ లు వెతుకుతున్నామని వాటి ఆధారంగా ఏమైనా సమాచారం దొరకవచ్చు అని చెబుతున్నారు ఏది ఏమైనా మంచి వయసులో ఉండి కష్టపడి జాబ్ సంపాదించుకొని సమాజానికి సేవ చేయాల్సిన అవకాశం వచ్చిన ఆర్మీ జవాన్ కనిపించకుండా పోయి ఇలా చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ విచారం వ్యక్తం చేస్తున్నారు అతను ఎక్కడ ఉన్నా సరే తిరిగి రావాలని ప్రజలందరూ ఆ దేవుడిని కోరుకుంటున్నారూ

# వాన దేవుడు కోసం చిన్నారుల ఆరాటం

**● వానల కోసం కప్పల పెళ్లి చేస్తున్న చిన్నారులు**



**పత్తికొండ, జూలై 14:-** కురిసిన వానలు కొన్ని రోజుల కురిసి మళ్లీ కనబడకుండా పోయాయి... వానలు కురిసినప్పుడు హర్షంతో పంటలు వేసుకున్న రైతన్నలు వానలు పడకపోవడంతో అందరి మనసులో నిరుత్సహం నెలకొంది... మబ్బులు వచ్చి ఆశ చూపి వెళ్లిపోతున్నాయి... వానలు పడాలని రైతన్నలు మొక్కని దేవుడు అంటు లేదు... చివరకు అన్నదాత ఇబ్బందులు చూసిన ఆ చిన్నారులకు తాము పూజ చేస్తేనైనా వరణదేవుడు కరున చూపుతాడని ఆశతో కప్పల పెళ్ళికి సిద్ధమయ్యారు. ఇది కర్నూలు జిల్లా పత్తికొండ మండలం ఆర్. మండగిరి గ్రామంలోని ఎస్సీ కాలనీలో చిన్నారులు కప్పల పెళ్లిళ్లు నిర్వహిస్తున్నారు. ఇలా చేస్తే వరణ దేవుడు తప్పక కరుణించి వర్షాలు కురుస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల కృషిని గ్రామ ప్రజలు ప్రశంసించి కొనియాడారు.

# కొనకండ్లలో తాగునీటికి కట కట

**● ఎమ్.ఎల్. సీ. సొంత గ్రామంలో అధ్వాన్నంగా తాగునీరు**



**ఉరవకొండ జులై 14:-** నియోజక వర్గంలోని వజ్రకరూరు మండలం కొనకండ్ల గ్రామంలో పెద్ద ఎత్తున నీటి సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారంలో ఐదు రోజులకు ఒకసారి త్రాగు అందిస్తున్నారని,అదీ అంతంత మాత్రంగా విడుదల చేస్తున్నారని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నియోజకవర్గంలో మేజర్ గ్రామంలో తాగునీటి సమస్యతో బెంబేలెత్తిన ప్రజల సమస్యను అధికారులు దృష్టికి ఎన్ని మార్లు తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోలేదని కొనకొండ్ల గ్రామానికి చెందిన మహిళామూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే నీటి సమస్య తీర్చాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పీజీఆర్‌యస్‌లో భూ కబ్జాదారు (పంచాయతీ కార్యదర్శి)పై ఫిర్యాదు



**ఉరవకొండ జూలై 14 : -** పంచాయతీ స్థలాన్ని గ్రామ కార్యదర్శి కబ్జా చేసి, ఆ స్థలంలో రెండు భవనాలను నిర్మించి పంచాయతీ చట్టాన్ని, అధికార దుర్వినియోగానికి పాల్పడి చట్టాన్ని అపహాస్యం చేశారంటూఎం ఆర్ పీ యస్ జిల్లా నాయకులు మీనుగ మధు బాబు సోమవారం పీజీ ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారుభూకబ్జా నిరోధక చట్టం మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన తహసీల్దార్ కు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ 2024 ప్రకారం సెక్షన్ 4( 3 )కిందఆయన శిక్షార్హులు. ఆయన భార్య పేరిట రెండు భవనాలునిర్మించారు. వాటికి ఇంటి పన్ను రసీదులు సైతం ఇచ్చారు. స్థానిక తహసీల్దార్ Alphabetను తదుపరి చర్యల కోసం జిల్లా పంచాయతీ అధికారికి బదిలీ చేసినట్లు మధుబాబు తెలిపారు.

# స్వచ్ఛంద రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయండి



**ప్రొద్దుటూరు జులై 14:-** ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిభిరంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం వారు ప్రెస్ క్లబ్ లో ఈ విషయమై ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ బుధవారం స్థానిక శివాలయం సర్కిల్ నందు ద్వితీయ వార్షికోత్సవం రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నామని, పట్టణంలో రక్తం కొరత వుండకూడదనేది తమ ఉద్దేశ్యం అని వివరించారు. 18 సంవత్సరాలు పూర్తయ్యి ఆరోగ్యంగా వున్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపికి మహిళలు చేరిక

**తాడిపత్రి జులై 14:-** భారతీయ జనతా పార్టీ తాడిపత్రి మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని నందలపాడు కాలనీ,చెందిన మహిళలు పార్టీ లోకి రావడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి గారు మరియు రాష్ట్ర లీగల్సన్ కన్వీనర్ పి.వీ ప్రతాపరెడ్డి మహిళలకు పద్మావతి, రాధా, నాగలక్ష్మి, అమరావతి, గంగమ్మ, లక్ష్మీదేవి, ఆనందరెడ్డి, పండు, అంజి, నాగేంద్ర ల గారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగినది. అలాగే మన దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అటువంటి అనేక సంక్షేమ పథకాలను వారికీ వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజు,చెన్న రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అమర వాణి, విజయ లక్ష్మి,భద్రయ్య, ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంద ల శివ,పాల్గొన్నారు



# దేశ పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఏబీవీపీ

**ప్రొద్దుటూరు జులై 14:-** దేశ పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున తెలిపారు. సోమవారంఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో, ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు నగరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ వరుణ్ రెడ్డి మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర కఠోరమైన మనసు గల యువత ఉంటే ఈ దేశ స్వరూపాన్ని మార్చేస్తారని అన్న స్వామి వివేకానంద కన్న కలలు నిజం చేయడం కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు మరియు ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9న ఢిల్లీ విశ్వవిద్యాలయం ఐదు మంది విద్యార్థులచే



ప్రారంభమై 60 లక్షల మంది సభ్యత్వం గల దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యగా అవతరించిందని అన్నారు. జ్ఞానం, శీలం, ఏకత లే సాధనాలుగా జాతీయత ఊపిరిగా విద్యార్థి యువతను జాగృతం చేస్తూ సామాన్య విద్యార్థులను సైతం సేవా సంఘర్షణ సంస్కార వంతమైన లక్షణాలు కలిగిన నాయకులుగా మలుస్తూ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అన్నారు జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వివకానందుని మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తుందన్నారు అభిలాష అన్నారు విద్యారంగా సమస్యల పరిష్కారంతోపాటు దేశంలో ప్రకృతి వైపరీత్యాలు లేదా దేశ విద్రోహుల ద్వారా దేశానికి ఏమి నష్టం వాటిని దేశం కోసం మేమున్నామంటూ దేశ రక్షణ గేయంగా ఏబీవీపీ పని చేస్తుందని అన్నారు. ఏబీవీపీ విద్యార్థులు సమస్య కోసమే కాకుండా సమాజ సేవలో కూడా ముందుంటుందని చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సేవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణ్ కుమార్ పొద్దుటూరు నగర కార్యదర్శి శివ నారాయణ శ్రావణ్ కుమార్ అభినయ్ మొదలైన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి

**● యూరియా కొరత లేకుండా చూడాలి**

**● అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**వేంపల్లి జులై 14:-** కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం అన్యాయం,దుర్మార్గం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఒక వైపు వర్షాలు పడక,గిట్టుబాటు ధర లభించక ,అన్న దాత సుఖీ భవ పథకం అమలు కాక రైతులు లబో దిబో అంటుంటే గోరు చుట్టు మీద రోకటి పోటులా మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా ,భారీగా పెంచిందన్నారు.50 కేజీల పొటాష్ పాత ధర రూ 1535 కాగా కొత్త ధర రూ 1800.అనగా బస్తా మీద రూ 265 పెరిగింది.10-26-26 పాత ధర రూ 1470 కాగా కొత్త ధర రూ 1800.అనగా బస్తా మీద రూ 330 పెరిగింది.12-32-16 పాత ధర రూ 1470 కాగా కొత్త ధర రూ 1720.అనగా బస్తా మీద రూ 250 పెరిగింది.ఇలాగా అన్ని రకాల ఎరువుల ధరలు పెరిగాయి.మరొక వైపు యూరియా కొరత తీవ్రంగా ఉంది.లభించడమే లేదు.కాంగ్రెస్ డిమాండ్లు.1.పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి.2.యూరియా కొరత లేకుండా చూడాలి.స్మార్ట్ మీటర్లు వద్దు.విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో చంద్ర బాబు ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటించడం,రెండు నాల్కల ధోరణి ప్రదర్శించడం శోచనీయం.ప్రతి పక్షం లో ఉన్నప్పుడు అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను జగన్ ప్రభుత్వం బిగిస్తే అడ్డు కోండి.ఒక వేళ బలవంతంగా బిగిస్తే పగుల గొట్టండి అని టిడిపి,జనసేన నాయకులు ప్రజలకు చెప్పారు. అధికారంలోకి వచ్చాక చంద్ర బాబు ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లు బిగించడం గర్హనీయం.నాడు చెప్పింది ఒకటి,నేడు చేస్తున్నది మరొకటి.ఇది మాట తప్పడం,మడమ తిప్పడం అవుతుంది.స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ చార్జీలు 10 నుంచి 15 శాతం పెరుగుతాయి.మొబైల్ ఫోన్లకు ముందుగా చెల్లించినట్లే స్మార్ట్ మీటర్ల కు కూడా ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించాలి.ఆటోమాటిక్



బిల్లింగ్ వస్తుంది కాబట్టి ప్రస్తుతం మీటర్ రికార్డింగ్ చేస్తున్న వారి ఉద్యోగాలు ఊడతాయి.సింగిల్ ఫేజ్ మీటర్ ఖరీదు రూ 9000.త్రి ఫేజ్ మీటర్ ఖరీదు రూ 18,000. 93 వాయిదాలలో వినియోగదారులు చెల్లించాలి.అదానీ,మోడీ బంధానికి భయపడి కూటమి ప్రభుత్వం అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం గర్హనీయం.ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమాన్ని విరమించుకోవాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు చేయూతలకు పెద్దపీట

**● వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి జులై 14:-** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ని కలిసి చేనేత కార్మిక నాయకులు చేనేత సమస్యలపై మెమరాండం అందించడం జరిగినది. అలాగే చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్ రెడ్డి ని కూడా కలిసి వారికి కూడా మెమొరండం అందించడం జరిగినది. చేనేత నాయకులు తో కలిసి చేనేత జిల్లా అధ్యక్షులు శీలం రమేష్. చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడం నాగభూషణం. తో కలిసి. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేందర్కి వివరిస్తూ. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి చేనేతలపై వరాలు జల్లు కురిపించి ఓట్లు దండుకొని 14 నెలలు గడిచిన ఇంతవరకు చింతాకంతా సాయం చేయని కూటమి ప్రభుత్వం చేనేతలకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ చెప్పారు 100 యూనిట్లు కరెంటు బిల్లు రాగానే పూర్తి డబ్బులు కట్టించుకుంటున్నారు 99 యూనిట్లకే పరిమితం చేశారు కూటమిలో చేనేతలకు పెద్ద మోసం జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు ఏడాదికి 24 వేల రూపాయలు ఇస్తా ఉన్నారు అలాగే 24 వేల రూపాయలు ఇస్తూ 100 యూనిట్లు కరెంటు



ఇస్తారేమో అని చేనేతలు మోసపోయి ఓటు వేసినందుకు ఈరోజుకు ఏడాదికి 24 వేల రూపాయలు మోసపోయారు 99 యూనిట్లు కేవలం నెలకోయ 500 రూపాయలు అవుతుంది ఆ విధంగా ఏడాదికి 12,000 అవుతుంది మిగతా 12 వేల రూపాయలు మోసపోయారు కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం చేయకపోయేగా ముందు ప్రభుత్వంలో ఇస్తున్న దాన్ని కోత పెట్టి ఈరోజు చేనేతల కడుపు కొట్టారు అయ్యా కూటమి నాయకులారా చేనేతల కష్టాలు తెలుసుకొని చేనేతలకు మరింత చేయూత నివ్వాలని చెబుతున్నాము ఏడాదికి 30 వేల రూపాయలు ఇచ్చి అలాగే చేనేతలపై జీఎస్టి పూర్తిగా రద్దు చేయాలి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలి. 45 ఏళ్లకే పింఛన్ ఇచ్చి. ఆరోగ్యశ్రీ బీమా కల్పించి. ఎప్పుడు అమలు పరుస్తారు. ముద్రా రుణాలు బ్యాంకు లింకు చేయకన్నా డైరెక్ట్ గా చేనేత కార్మికుని అందించాలి అలాగే మరో 5 లక్షలు వరకు జీరో వడ్డీతో రుణాలు అందించాలి. పతి గవర్నమెంట్ ఉద్యోగి ప్రైవేటు ఉద్యోగస్తులు అందరూ చేనేత వస్త్రాలను ధరించాలి. అలాగే గవర్నమెంట్ స్కూల్లో ఇస్తున్న స్కూల్ యూనిఫాం చేనేత వస్త్రాలతోనే తయారు చేసిన వస్త్రాలు అందించాలి. ఎలక్ట్రానిక్ జాకార్డులో అందించాలి. చేనేతలకు గృహాలు మంజూరు చేయాలి. రాష్ట్ర ఆప్కో చైర్మన్ డైరెక్టర్లను త్వరగా భర్తీ చేయాలి. కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం అందించి ఆదుకోవాలి చేనేతలు ప్రభుత్వ సహాయం అందక అప్పులు చేసి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వం గమనించి ప్రభుత్వ సాయం అందించి చేనేత వృత్తులను ప్రోత్సహించాలి అని చేనేత నాయకులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తబ్బాళ్ళపల్లి నియోజకవర్గ చేనేత అధ్యక్షులు జి వెంకటేశ్వర్ రెడ్డి. చేనేత నాయకులు అనంత మునిశేఖర్. వీరబల్లి మండలం చేనేత అధ్యక్షులు మోడం మదనమోహన్. గుండ్లపల్లి శ్రీనివాసులు.సిబ్యాల బాలాజీ. పురం శివయ్య. పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు...

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**● తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి**

**● వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**

**పులివెందుల టౌన్ జులై 14:-** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని అన్నారు. పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈసందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి ,అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులును కూటమి ప్రభుత్వం అందిస్తుంది.ఈ నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు 32,73,335 /- రూపాయిల చెక్కులను మారెడ్డి జోగిరెడ్డి ,రఘునాథరెడ్డి గ చేతుల మీదుగా అందజేశారుచెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## రౌడీషీటర్లు సస్పెక్ట్‌లు వారానికి ఒకసారి హాజరవ్వాలి: సిఐ జయచంద్ర



**రేణిగుంట జులై 14:–** రేణిగుంట పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ లు వారానికోసారి వచ్చి హాజరవ్వాలని సీఐ జయచంద్ర తెలిపారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ లుకు సిఐ జయచంద్ర కౌన్సిలింగ్ ఇచ్చారు. సక్రమమైన పద్ధతిలో జీవనం సాగించాలని బెదిరింపులు రౌడీయిజలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి వచ్చి పోలీస్ స్టేషన్లో హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ జయచంద్ర హెచ్చరించారు.

## వైభవంగా వసంతోత్సవం



**రాజంపేట జులై 14:–** తాళ్లపాక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారికి వైభవంగా వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిద్ధేశ్వర చెన్నకేశవ స్వామివారిని ప్రత్యేక అలంకరణలో కొలువు దీర్చి పల్లకిలో కూర్చోబెట్టి తాళ్లపాక మాడా వీధుల్లో ఆనందోత్సవాల నడుమ ఒకరం మీద ఒకరు భక్తులు వసంతాలు చల్లుకుంటూ కేరళ నృత్యం నడుమ వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో తాళ్లపాక గ్రామంలో ప్రత్యేక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంటరమేష్ నాయుడు, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, తాళ్లపాక మాజీ సర్పంచ్ తనయుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం, తాళ్లపాక గ్రామ పెద్దలు పేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చక్ర స్నానం



**రాజంపేట జులై 14:–** తాళ్లపాక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారికి వైభవంగా చక్ర స్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిద్ధేశ్వర చెన్నకేశవ స్వామివారిని ప్రత్యేక అలంకరణలో కొలువు దీర్చి వేదికపై కూర్చోబెట్టి వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వామివారికి చక్రస్నాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంటరమేష్ నాయుడు, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, తాళ్లపాక మాజీ సర్పంచ్ తనయుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి రమణయ్య, అదృష్ట , సుదర్శన్, నరేంద్ర, భాస్కర్ తాళ్లపాక గ్రామ పెద్దలు పేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్తి రామలింగేశ్వర స్వామివారి భూముల వేలం

**ప్రొద్దుటూరు జులై 14:–** స్థానిక రామేశ్వరం లోని శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సోములవారి పల్లె పంచాయతీ లోని 39 ఎకరాల 84 సెంట్లు గల భూములకు సోమవారం దేవస్థానం నందు బహిరంగ వేలంపాట నిర్వహించగా బహిరంగ వేళం నందు 3,73,500 రూపాయలు వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. గతంలో 1,30,500 రూపాయలు గుత్త చెల్లించగా ప్రస్తుతం అంతకన్నా 243,000 అదనపు ఆదాయం వచ్చిందని వివరించారు. అదేవిధంగా దేవస్థానం హుండీలు ప్రొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కించగా 127,657 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు.



## పేద ప్రజల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం: గాజుల ఖాదర్ భాష



**రాయచోటి జులై 14:–** నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్బాషా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు పరిపాలన దేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులకంటే కూడా మంచి పరిపాలన అని చంద్రబాబు పరిపాలనలో అందరూ సంతోషంగా ఉంటారని రాష్ట్ర ప్రజలందరూ ఢంకా మోగిస్తూ చెబుతూ జేజేలు పలుకుతున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు మంత్రి నారా లోకేష్ విద్యను గత ప్రభుత్వంలో పూర్తిగా భ్రష్టు పట్టిస్తే నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో విప్లవం తీసుకొచ్చారని పిల్లలంతా చదువుకోవాలి భవిష్యత్తుకు మార్గదర్శకులు విద్యతోనే అన్న నినాదం నారా లోకేష్ బాబు దే అని చెప్పారు ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. నిరుద్యోగ సమస్యను నిర్మిలించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిచంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో మన రాష్ట్రానికి వస్తున్నాయి అని తెలిపారు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మహిళలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో రోడ్డు వేశారని తెలిపారు సమస్యలను తీసుకుని వెళితే సమస్యలను కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మల్లికార్జున బలరాం రాము తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా మణికంఠ హైదర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం




**తిరుపతి జులై 14:–** గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహతీ ఆడిటోరియంలోఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణోత్సవం సాంప్రదాయబద్ధంగా జరిగింది. హోమంతో ప్రారంభమైన వేడుకలు కళ్యాణోత్సవంతో ముగిసింది. గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం స్వామి వారసులలో ఏడవ తరానికి చెందిన వీరంభట్ల స్వామి ఆయన సతీమణి చేతుల మీదుగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం తిరుపతిలో నిర్వహించడం ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్వామి కాలజ్ఞానం ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్శన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు నాగరత్నం రెడ్డి, ఉమాపతి ఆచ్చారి, గిరిబాబు ఆచ్చారి, శివకుమార్ తదితరలు పాల్గొన్నారు.


## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు**



**రాయచోటి జులై 14:–** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వేతనాల పెంపు, సంక్షేమ పతకాల అమలు వంటి సమస్యల పై న్యాయసమ్మతమైన సమస్యలపై సోమవారం రెండో రోజున నిరవధిక సమ్మె సందర్భంగా నల్ల రిబ్బన్లతోనూ మరియు దీక్షా శిబిరం లో నే వంటా వార్పు తో నిరసన చేశారు. 5 మంది దీక్షలో కూర్చున్నారు. సమ్మె వలన నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ ఇతర అత్యవసర పౌర సర్వీసులకు పలు పట్టణాలు, నగరాల్లో అంతరాయం ఏర్పడిందని ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ మంత్రి, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు. తక్షణమే జోక్యం చేసుకొని కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలి. వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని, నిలిచిపోయిన పౌర సదుపాయాలను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ మాట్లాడుతూమున్సిపల్ కార్మికుల న్యాయ సమ్మతమైన ఆందోళనకు పారిశుధ్య విభాగపు కార్మికులు పూర్తి స్థాయి మద్దతు తెలుపుతున్నదన్నారు. వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ఫయాజ్ సలీంలు మాట్లాడుతూ భుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచి వారి కష్టాలు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఇంజినీరింగ్ సిబ్బంది అక్బర్,శంకరయ్య,ఈశ్వర్ రెడ్డి, మల్లికార్జున, రమణ, రమేష్, రమాదేవి,వెంకటలక్ష్మి, మౌనిక, దేవా, కృష్ణారెడ్డి, బ్రహ్మయ్యమరియు శానిటేషన్ వర్కర్స్ చెన్నయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో చురుగ్గా పరిశుద్ధ్య చర్యలు



**ఉరవకొండ జులై 14:–** పదో వార్డులో గ్రామ కార్యదర్శి చురుగ్గా పరిశుధ్ధ్య చర్యలు చేపట్టారు. ఆవాసాల మధ్య ఏపుగా ముళ్ల పొదలు పెరిగాయి. విష పురుగులు సంచరిస్తున్న నేపథ్యం లో గ్రామ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మురుగు కాల్వల్లో పూడిక తీయించి ముళ్ల పొదలు తొలగించారు. దీనితో పదో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## ఫిట్ నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలకు డిమాండ్

**● ఏ.ఐ.యస్.యఫ్ తగ్గుపర్తి చందు**



**ఉరవకొండ జులై 14:–** జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో కండిషన్ లేకుండా నడుపుతున్న బస్సులను వెంటనే సీజ్ చేయాలని ఏ.ఐ. యస్.యఫ్ జిల్లా కార్యదర్శి తగ్గుపర్తి చందూ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు పీ జీ ఆర్ యస్ లోఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చందూ మాట్లాడుతూపరిమితికి మించి ఎక్కువ విద్యార్థులను రవాణా చేయడం సరికాద న్నారు. కూడేరు మండలంలోని సంగమేశ్వర స్కూల్ కు సంబంధించిన బస్సు కండిషన్ సరిగ్గా లేక గత శుక్రవారం ఉదయం విద్యార్థులను ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా బస్సు స్టీరింగ్ విరిగిపోయి దారి పక్కలో ఉన్న గుంతలోకి వెళ్లి ఆగిపోయింది. బస్సుల్లో కూడా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని స్కూలుకు తీసుకొని వస్తున్నారు. ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు..అంతేకాకుండా డ్రైవర్లు వయస్సు 50 నుండి 60 ఏళ్ల వయసు పైబడిన వారు తక్కువ జీతంకి వస్తారని విద్యాసంస్థల యాజమాన్యాలు వాళ్లను డ్రైవర్లుగా ఏర్పాటు చేసుకుంటున్నారు వారికి చూపు తక్కువగా ఉంటుంది దూరంగా ఉన్నది సరిగా కనపడదు ఎక్కువగా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. విద్యా సంవత్సరం ప్రారంభ సమయంలో ప్రైవేట్ కార్పొరేట్ బస్సులు ఆర్టీవో కార్యాలయానికి చెకింగ్ కి వస్తే అవి సరిగా లేకపోయినా కూడా వాటికి అనుమతులు జారీ చేస్తున్నారు దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలుపుతున్నాము. కండిషన్ లేకుండా బస్సులు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని ఫిట్నెస్ లేని బస్సులను సీట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా కోరుచున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ నాయకులు బాబు భార్గవ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి


**● జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**కడప జులై 14 :–** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి: డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు

**కడప జులై 14 :–** జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో డిఆర్వో గారి ఛాంబర్లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే క్రింద తెలిపిన నోటిఫికేషన్ సంబందించిన పరీక్షల నిర్వహణపై... డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు శ్రీమతి యాన్. అంజమ్మ(సెక్షన్ ఆఫీసర్) మరియు పి. పద్మ ప్రియ(సెక్షన్ ఆఫీసర్)లతో కలిసి పరీక్షల విధులు కేటాయించిన 07 మంది లైజెన్ ఆఫీసర్లు, 07 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో మరియు పోలీస్, మెడికల్, విద్యుత్ శాఖదికరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో పై నోటిఫికేషన్ సంబందించిన పోస్టుల భర్తీ కోసం.. ఈ నెల 15 మరియు 23వ తేది వరకు ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ల, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.



తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం, 15 జులై 2025


# తాళ్లపాక చెరువులో బయటపడిన వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శివలింగం

**• తండోపతండాలుగా తరలివస్తున్న భక్తులు • శివలింగానికి టీటీడీ పూజలు అందించాలంటున్న గ్రామస్తులు**





**రాజంపేట జూలై 14:-** కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని 32 వేల కీర్తనలతో ఆరాధించిన పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్లపాక గ్రామంలోని మొదటి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వెయ్యేళ్ల చరిత్ర కలిగిన సుమారు ఐదు అడుగుల ఎత్తు కలిగిన శివలింగం బయటపడింది. అదేవిధంగా పురాతనమైన ఒక రోలు వెలుగు చూసింది. దీంతో తాళ్లపాక గ్రామస్తులు తోపాటు రాజంపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తాళ్లపాక చెరువు వద్దకు తరలివచ్చి చరిత్ర కలిగిన శివలింగానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈనెల 7వ తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, తాళ్లపాక గ్రామ మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యంలు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తో టీటీడీ ఈవో శ్యామల రావును కలిసి తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక వరకు రహదారిని విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రహదారి కిరువైపులా పేరెన్నిక కలిగిన కవుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు, చెరువును సుందరీకరణ చేసి అందులో అన్నమయ్య పద కవితలు రాస్తున్నట్లుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి పత్రాన్ని అందజేసి విన్నవించారు. అంతకు ముందుగా టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్ లు తాళ్లపాక గ్రామంలో పర్యటించి తాళ్లపాకలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఈవోకు విన్నవించారు. స్పందించిన ఈవో శ్యామలరావు వెంటనే టీటీడీ ఇంజనీరింగ్ అధికారులను తాళ్లపాక గ్రామానికి పంపించి రహదారి,చెరువు అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు తయారు చేసి తమకు వెంటనే అందించాలని ఆదేశించారు. దీంతో తాళ్లపాక రహదారి విస్తరణ పనులకు ఇరిగేషన్ ఎస్ ఈ ఆదేశాల మేరకు జేఈ మధుసూదన్ ప్రత్యేక సర్వే చేపట్టారు. చెరువు అభివృద్ధి పనులను టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు తాళ్లపాక గ్రామస్తుడైన జవ్వాజి మోహనరావుకు అప్పగించడంతో మోహనరావు వెంటనే రెండు జెసిబి లతో చెరువు లోని కంప చెట్లను తొలగించేందుకు పనులను ప్రారంభించారు. పనులుజరుగుతున్న సమయంలో చరిత్ర కలిగిన శివలింగం వెలుగు చూసింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శివలింగాన్ని చూసేందుకు తాళ్లపాకకు తరలి వచ్చి పూజలు చేస్తున్నారు. చెరువులో బయటపడిన చారిత్రాత్మక శివలింగానికి నిత్య పూజలు అందించేందుకు టీటీడీ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఈ శివలింగం పూజలకు నోచుకోకపోవడంతో తాళ్లపాక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉందని మరికొందరు అంటున్నారు. అన్నమాచార్యుల వారు 1426వ సంవత్సరం క్రోధినామ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున తాళ్లపాకలో లక్కమాంబ, నారాయణ సూరి దంపతులకు జన్మించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పై ధ్యాసతో చిన్నప్పుడే అన్నమయ్య తల్లిదండ్రులకు చెప్పకుండా భక్తుల వెంబడి దారి పట్టి అడవి మార్గాన తిరుమలకు చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తిరుమలకు చేరుకొని ఇంటికి రావాలని అన్నమయ్యను బ్రతిమలాడు కోవడంతో తాళ్లపాకకు తిరిగి వచ్చి వివాహం చేసుకున్నప్పటికీ మళ్లీ తిరిగి తిరుమలకే వెళ్ళాడు. శ్రీ వెంకటేశ్వర స్వామికి రోజు కు ఒక్క కీర్తన చొప్పున 32వేల కీర్తనలను రచించి పాడి సంకీర్తన కైంకర్యాన్ని చేసిన వాగ్గేయకారుడు అన్నమయ్య. తదుపరి అయన కుమారుడు పెద్ద తిరుమలయ్య, మనుమడు తాళ్ళపాక చిన్నన్న ఈ కైంకర్యాన్ని నిర్వహించారు. ఆయన ఇల్లాలు తిమ్మక్క కూడా సుభద్రా పరిణయం అనే కావ్యాన్ని రచించి తొలి తెలుగు కవయిత్రి గా ఖ్యాతినొందినారు. అన్నమయ్య మరొక కుమారుడు నరసింగన్న మాచర్ల ప్రాంతానికి పోయి స్థిరపడినట్లు తెలుస్తోంది. "చిన్న ద్విపద కెఱుఁగును పన్నుగ పెద తిరుమలయ్య పదనమున కెఱుఁగున్ మిన్నంది మెరయు నరసింగన్న కవిత్వమ్ము పద్య గద్య శ్రేణిన్" అని తెనాలి రామ కృష్ణ కవి చెప్పినట్లు తెలుస్తోంది. తెలుగు వ్మాయంలో తాళ్ళపాక కవుల ప్రాబల్యం ఎలాంటిదంటే ఆ కాలంలో " తమది కొంత తాళ్ళపాక వారిది కొంత" అన్నంత. తాళ్లపాక లోని పాటిగడ్డలో పురావస్తు శాఖ వారు చేపట్టిన త్రవ్వకాలలో కొన్ని మట్టి ఇటుకలు, మట్టి కాగులు అందులో కొన్ని నాణేలు బయట పడ్డాయి. అన్నమయ్య జన్మించిన గ్రామానికి చెందిన బాలరాజు కృష్ణంరాజు తాళ్లపాక సంగీత నాటక అకాడమీ ద్వారా, తన కున్న పలుకుబడి ద్వారా అప్పటి ఎమ్మెల్యేలు రత్న సభాపతి, ప్రభావతమ్మ వంటి నాయకుల సహకారంతో తాళ్లపాకకు వన్నెతెచ్చారు. దీంతో టీటీడీ వారు తాళ్లపాక గ్రామంతో పాటు గ్రామంలోని పాఠశాలను దత్తత తీసుకున్నారు. 1979లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాళ్లపాక గ్రామంలోని అన్నమాచార్య ధ్యాన మందిరానికి శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో ఈవోగా బాధ్యతలు చేపట్టిన పీవీఆర్ కె ప్రసాద్ అన్నమయ్య ధ్యాన మందిర నిర్మాణం పూర్తి చేసి 1980లో ప్రారంభించి తాళ్లపాక అభివృద్ధికి అవిరాళంగా కృషి చేశారు. 1991 లో అన్నమయ్య ఆరాధ్య దైవమైన సిద్దేశ్వర, చెన్నకేశవ, సుదర్శన చక్ర ఆలయాలను టిటిడి దత్తత తీసుకుంది. అప్పటినుంచి అన్నమయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలతో పాటు చెన్నకేశవ సిద్దేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే తాళ్లపాకలో ఇంకా చారిత్రాత్మకమైన పురాతన ఆలయాలు శివలింగాలు, ఉన్నాయని గ్రామస్తులు చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు చెరువులో చరిత్ర కలిగిన శివలింగం బయట పడటంతో తాళ్లపాక వాసుల మాటలు నిజమయ్యాయి. తాళ్లపాక గ్రామంలో అన్నమయ్య నడియాన కొన్ని ప్రదేశాల్లో, అన్నమయ్య గడ్డి కోస్తున్నప్పుడు చిటికెన వేలు తెగిన చోటు తాళ్లపాక పొలంలోని మద్ది చెట్టు వద్ద ఆనవాళ్లు ఉన్నాయని, అదేవిధంగా సిద్దేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామ దేవత పావురమ్మ మందిరం ఎత్తైన గోపురంతో ఉండేదని.. ప్రస్తుతం ఆ ఆలయం కూలిపోగా విగ్రహం మాత్రం ఉందని, పాఠశాల ఆవరణంలో గుడ్డెయ్య గా పిలువబడే పెనగలూరు మండలం కంబాల గుంట గ్రామానికి చెందిన సుబ్బదాసు ఆధ్యాత్మిక రచనలు చేసిన అంధుడి సమాధి ఉందని .. గ్రామ సమీపంలోని గుర్రాల గడ్డలో చారిత్రాత్మక చరిత్ర కలిగిన ఆలయ ఆనవాళ్ళతోపాటు చిన్న శివలింగం కనిపిస్తోందని తాళ్లపాక గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు శివలింగం బయల్పడిన ప్రదేశం నేరెళ్లగడ్డ పేరుతో పిలువబడేదని ఇక్కడ ప్రతి ఏటా మొలకల పూర్ణిమ రోజున రాచపాళెం రాజులు మొలకలు విత్తే ముందు ఇక్కడ పూజలు చేసేవారని పూర్వీకుల ద్వారా తెలిసినట్లు ఆడిటర్ ఎస్ఎస్ పంత్ చెబుతున్నారు. వీటన్నింటిపై టిటిడి వారు పరిశోధనలు చేస్తే తాళ్లపాక లో మరికొన్ని చారిత్రాత్మక విషయాలు వెలుగులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఓపీలుయాబై.. ఆపరేషన్లకు ఇరవై నేత్ర శిబిరానికి భారీ స్పందన



**ఉరవకొండ జులై 14:-** శివరామరెడ్డి ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో పాల్తూరు గ్రామంలో సుశీల నేత్రాలయ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ కర్నూలు వారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. 50 మంది లబ్ధిదారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా. వారిలో చెస్తార్ చికిత్సకు 20 మంది ఎంపికైనట్లు సీనియర్ వైసీపీ నాయకులు మాలింగ పేర్కొన్నారు. కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జులై 14:-** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నా యని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో చెత్త, మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త తరించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట డి. ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.


## పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీలను కన్ష్టక్షన్‌ను త్వరగా పూర్తి చేయాలి

**బేతంచెర్ల జులై 14:-** గత ప్రభుత్వంలో తీసుకొచ్చినటువంటి MSME కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్,ఐటిఐ కాలేజ్ పూర్తయ్యే సమయంలో ప్రభుత్వం మారాక ఆ కన్స్ట్రక్షన్ ఆగిపోయినందువలన ఇక్కడ ఉన్న MSME కాలేజీ ని మళ్లీ తిరిగి ఇక్కడికే తీసుకురావాలని, పాలిటెక్నిక్ కాలేజ్ ఐటిఐ కాలేజ్ ని త్వరగా పూర్తి చేయాలని స్టేట్ లో ఎక్కడలేని విధంగా MSME కాలేజ్ ని ఇక్కడ స్థాపించడం మన అదృష్టం. కావున ఇది పెండింగ్లో ఉన్నందువలన త్వరగా పూర్తి చేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి వారు మెమోరాండం సోమవారం అందించారు. స్వాములు,సురేష్, శివకృష్ణ, విష్ణు,గోపి తదితరులు పాల్గొన్నారు



# ఎరుపెక్కిన..హైవే రోడ్డు ఆర్తనాధాలతో హోరెత్తి పోయింది

**• 9 మంది మామిడికాయలు కూలీలు దుర్మరణం • రెడ్డిపల్లి కట్ట కింద పల్టీ కొట్టిన మామిడికాయల టెంపో లారీ • రోధిస్తున్న కుటుంబీకులు బంధువులు • ఆసుపత్రిలో పరామర్శించిన నాయకులు జిల్లా అధికారులు మంత్రులు**





**ఓబులవారిపల్లి జూలై 14 :-** కడప చెన్నై ప్రధాన రహదారి రక్తసిక్తమై ఎరుపెక్కింది. కడప చెన్నై ప్రధాన రహదారి ఓబులవారిపల్లి పొలంపేట మండలాల సరిహద్దులో రెడ్డిపల్లి కట్ట వద్ద. ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 మంది రైల్వే కోడూరు శెట్టిగుంట ఎస్టి కాలనీకి చెందిన వారు మృత్యువాత పడ్డారు రాజంపేట ఇసుకపల్లి నుంచి మామిడికాయల సేకరించి టెంపుల్ లారీలో రైల్వేకోడూరు మార్కెట్ మామిడికాయలు యార్డుకు రవాణా చేస్తుండగా. రోడ్డు ప్రమాదంలో పుల్లంపేట మండలం రెడ్డిపల్లి కట్ట వద్ద అదుపుతప్పి టెంపుల్ 18 మంది కూలీలు ఒకటేసారి 8 మంది మృతి చెందగా మరొకరు రాజంపేటలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మరి కొందరికి గాయాలు కాగా 9 మంది ప్రాణాలతో మిగిలారని పోలీసులు తెలిపారు పోలీసులు కథలం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సెట్టిగుంట గ్రామానికి చెందిన శివ అనే మామిడికాయల పాత గురించి కూలీలకు మేస్త్రీగా ఉన్న వ్యక్తి కూలీలను తీసుకెళ్లి అక్కడ మామిడికాయల సేకరించి వారికి సాయంత్రానికి గిట్టుబాటు ధర కూలీలు అప్ప. ఈ నేపథ్యంలో సెట్టిగుంట నుంచి వచ్చిన 18 మందిలో తొమ్మిది మంది మృత్యువాత పట్టడం రాష్ట్రంలోనే రోడ్డు ప్రమాదంలో సంచలనం సృష్టించిందని ఈ విషయం బాధాకరమని అటు మంత్రులు ఇటు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు కడప సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి అన్నమయ్య జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు. ప్రభుత్వ ఆసుపత్రిలో రాజంపేటలో శతఘాతులను పరామర్శించి మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అధైర్య పడవద్దు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామన్నారు ఇదే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగడం ఎక్కువగా హైవే రోడ్లు మృత్యువాత పడటం బాధిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఎక్కువగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాల జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. దాదాపు ఇందులో ఐదు మంది మహిళలు నలుగురు పురుషులు మరణించడంతో క్షతగాత్రులుగా చిన్నారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బయటపడడం పిల్ల తల్లి తండ్రులు ఊపిరి పీల్చుకోవడం జరిగిందన్నారు ఏది ఏమైనా కూలిపోయిన వారు ఒకసారిగా మరణం పడడంతో విధి చిన్నచూపు చూపిందని కూలీలను విధి కవలించిందని పలువురు బోరును వినిపిస్తున్నారు ఆసుపత్రిలో మృతి చెందిన శవాలు వద్ద బంధువులు వారి కుటుంబీకులు గ్రామస్తులు బోరును వినిపిస్తుంటే చూసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకొని పోరుని విడిపించారు వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు ఏది ఏమైనా రోడ్డు ప్రమాదాలను జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి: సిపిఎం



**పత్తికొండ జూలై 14:-** పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎర్రగుడీశ్వర్ రెడ్డి భవనం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సోమవారం విద్యుత్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి డి గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచిందని, ట్రూ ఆఫ్ పేరుతో ప్రజలపై భారాలు వేసిందని అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మేము అధికారంలోకి వస్తే వైసిపి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేస్తామని చెప్పి నేడు మాట మరిచారు అన్నారు. ఎన్నికల ముందు జగన్ అవలంబిస్తున్న విధానాలకు తీవ్రంగా వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే అవలంబిస్తూన్నారు అన్నారు. పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు పరచుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, గంగన్న, సురేంద్ర, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర. సివిల్ సప్లై హమాలీల నాయకులు హుస్సేన్, ఆచారి, లచ్చి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, సికామణి, రషీద్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, శేఖర్, మోహన్, డివైఎఫ్ఐ నాయకులు మండల అధ్యక్షులు దుగ్గేన్న, జయప్రకాశ్ రెడ్డి, డి.అల్లిపిర, పిఎన్ఎం నాయకులు రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

మంగళవారం,
15 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాలను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు.




కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు, మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

# ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు




## - ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

**హైదరాబాద్,జూలై 14:** ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్‌ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్‌ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొకకబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో డకౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్దాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటా మన్న భరోసాను కల్పించారు. ఆ ప్రకాశం, పల్నాడు, చిత్తేరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. అదికారంలో ఉండగా వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారిని న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.



# జనాభా పెరుగుదలకు ఏదీ ముకుతాడు?

ప్రపంచ జనాభా 2025లో 8.2 బిలియన్లను దాటడంతో వనరులు, పర్యావరణం, సామాజిక, –ఆర్థిక స్థిరత్వంపై మానవ విస్తరణ ప్రభావం ఇంతకు ముందెన్నడూ లేనంతగా స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రతి సంవత్సరం జులై మాసంలో జరుపుకునే ప్రపంచ జనాభా దినోత్సవం, ఈ సవాళ్లను గుర్తు చేస్తూ, విధాన నిర్ణేతలు, ప్రభుత్వాలు, వ్యక్తులు స్థిరమైన అభివృద్ధి, లింగ సమానత్వం, అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందే దిశగా కృషి చేయాలని కోరుతోంది. ప్రపంచ జనాభా చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025 నాటికి 8.2 బిలియన్లను అధిగమించింది. ఈ సంఖ్య సుమారు 71 మిలియన్ల మంది వార్షిక పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 0.89% వృద్ధి రేటును సూచిస్తుంది.గత దశాబ్దాల కంటే ఈ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ, ప్రపంచం ఇప్పటికీ పట్టణీకరణ, వనరుల వినియోగం, పర్యావరణ ప్రభావం, ఆర్థిక అసమానతలకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా, దాని ద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, జనాభా పెరుగుదల సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నారు. 1987 జులై 11వ తేదీన ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న (డే ఆఫ్ ఫైవ్ బిలియన్)రోజున పురస్కరించుకొని జనాభా పెరుగుదల గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలా క్లిష్టమైనటువంటి జనాభా సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని 1989లో ప్రారంభించింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన జనాభా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల కేవలం సంఖ్యల గురించి కాదు. ఇది మానవహక్కులు, లింగ సమానత్వం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత, వాతావరణ స్థితిస్థాపకత, ప్రపంచ వనరుల బాధ్యతాయుతమైన ఉపయోగం గురించి కూడా. ఆర్థిక వృద్ధిని పర్యావరణ పరిరక్షణ, మానవ శ్రేయస్సుతో సమతుల్యం చేసే వినూత్న పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, మేధావులు, పరిశోధకులు, సంఘాలు కలిసి పనిచేయాలి. అంతే కాకుండా జనాభా ధోరణులను స్థిరీకరించడంలో మహిళా సాధికారత, పునరుత్పత్తి హక్కులు కీలక పాత్ర పోషిస్తాయి.అధిక సాంద్రత కలిగిన జనాభాను నిర్వహించడానికి సాంకేతిక పురోగతి, స్మార్ట్ అర్బన్ ప్లానింగ్ కూడా చాలా అవసరం. జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లులను రూపొందించి, వాటిని అమలు చేయాలి. అయితే, బిల్లులు రూపొందించేటప్పుడు, ప్రజల హక్కులు, మతపరమైన, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వం కూడా ఈ ప్రాథమిక సమస్య అయిన జనాభా గురించి ఆలోచించడం లేదు. 20వ శతాబ్దం మొదట ప్రపంచ జనాభా 160 కోట్లు. ఈ రోజు ఒక శతాబ్దం తరువాత మనం 720 కోట్ల జనాభా. 2050 నాటికి 960 కోట్ల జనాభా అవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం బాధ్యత రహితమైన పునరుత్పత్తి. భారతదేశంలో 1947 సంవత్సరంలో మన జనాభా 33 కోట్లు. ఇవ్వాళ 120 కోట్లు, ఎన్ని చెట్లు పెంచినా, ఎన్ని చట్టాలు చేసినా, ఎటువంటి సాంకేతికతను తెచ్చినా జనాభా నియంత్రణ లేనిదే పరిష్కారం లేదు. జనాభా నియంత్రణ చేయకుండా, పర్యావరణ, భూమి లేదా నీరు పరిరక్షణ గురించి మాట్లాడడం వల్ల ఏమీ జరగదు. ప్రస్తుత సైన్స్ సాంకేతికత ప్రతి మనిషినీ అతిగా క్రియాశీలకంగా మార్చింది. మానవుని క్రియాశీలతను ఆపలేం, అలా చేస్తే మానవాళి ఆకాంక్షలకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది. మనం కేవలం జనాభా నియంత్రించడం మాత్రమే చేయగలం. అందరి సమష్టి కృషితోనే ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి జనాభా పెరుగుదలను అరికట్టవచ్చు. **– డా. మోటె చిరంజీవి, 99491 94327**

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
మంగళవారం, 15 జులై 2025



# ద్రావిడ్ భారీ రికార్డ్ బద్దలు

## - చరిత్ర సృష్టించిన శుభమన్ గిల్



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదివరకే దాదాపు పది రికార్డులను తన ఖాతాలో వేసుకున్న గిల్ ఇంగ్లాండ్‌తో లార్డ్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మూడో టెస్టులో రాహుల్ ద్రావిడ్ రికార్డును అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయడం ఛేజింగ్ లో భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే, ఈ ఇన్నింగ్స్ ద్వారా రాహుల్ ద్రవిడ్ 23 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డ్ మిస్టర్ డిపెండబుల్ ద్రావిడ్ పేరట ఉండేది.మూడో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేసర్ బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కీలకమైన ఈ ఇన్నింగ్స్ లో గిల్ కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఈ టెస్ట్ సిరీస్‌లో గిల్ 607 పరుగులు చేశాడు. దాంతో ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రావిడ్ పేరిట ఉంది. ద్రావిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో జరిగిన 4 మ్యాచ్‌ల%ఖు% 6 ఇన్నింగ్స్‌లలో మొత్తం 602 పరుగులు చేశాడు. ఇప్పుడు భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డుపై శుభ్‌మన్ గిల్ కన్నేశాడు. అతను టెస్ట్ సిరీస్ లో తరువాత మ్యాచ్ లలో ఇది సాధించవచ్చు. ఇంగ్లాండ్ పై టెస్ట్ సిరీస్ లో గ్రాహం గూచ్ పేరిట అత్యధిక పరుగుల రికార్డ్ ఉంది. గ్రాహం గూచ్ 1990లో 752 పరుగులు చేశాడు. గిల్ అతని రికార్డును బద్దలు కొట్టాలంటే తరువాత 4 ఇన్నింగ్స్‌లలో గిల్ 146 పరుగులు చేయాలి. గిల్ ఈ సిరీస్‌తో టెస్ట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో అతను సెంచరీ చేశాడు. రెండో టెస్ట్‌లో అతను 430 పరుగులు (269o161) చేశాడు. ఓ టెస్టుల్లో ఒక భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. జో రూట్ సెంచరీతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసింది. భారత్ నుంచి మొదటి ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ సెంచరీ చేయడంతో పాటు పంత్, జడేజాల హాఫ్ సెంచరీలతో ఇండియా కూడా 387 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 192 పరుగులకు ఆలౌట్ అయింది, నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ సైతం 4 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. ఐదవ రోజున భారత్ విజయానికి 135 పరుగులు చేయాలి. మరోవైపు ఇంగ్లాండ్ నెగ్గాలంటే 6 వికెట్లు తీయాలి. కేఎల్ రాహుల్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. భారత్ ఆశలన్నీ అతడి మీదే ఉన్నాయి. పంత్ వేగంగా పరుగులు చేయడం జట్టుకు కలిసి రానుంది.

# కేఎల్ రాహుల్ ఔట్‌పై గవాస్కర్ తీవ్ర అసంతృప్తి



క్రికెట్ లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది అంపైర్ నిర్ణయాలపై స్పష్టతనిచ్చే ఒక ముఖ్యమైన సాధనంగా మారింది. అయితే, లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసిన తీరుపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. మ్యాచ్‌లోని ఒక కీలక సందర్భంలో, కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్ బౌలర్ బంతికి ఎల్బీడబ్ల్యూగా అవుట్ అయ్యాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చినప్పటికీ, ఇంగ్లాండ్ జట్టు రివ్యూకు వెళ్లింది. డీఆర్ఎస్‌లో బంతి మిడిల్ స్టంప్‌ను తాకుతుందని చూపించడంతో రాహుల్‌ను అవుట్‌గా ప్రకటించారు.ఈ నిర్ణయంపై కామెంటరీ బాక్స్‌లో ఉన్న సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీఆర్ఎస్‌లో బంతి ప్రయాణించిన తీరు, స్టంప్స్‌ను తాకిన వైనంపై ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. "ఆశ్చర్యంగా, ఈ బంతి అంతగా ఎగరలేదు. భారత బౌలర్లు బౌలింగ్ చేసినప్పుడు చాలాసార్లు సమీక్షలలో బంతి స్టంప్‌ల పైనుంచి వెళ్తున్నట్లు చూపించాయి" అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు."నేను ఈ టెక్నాలజీని ప్రశ్నిస్తున్నాను" అంటూ ఫైర్ అయ్యారు. ఆయన మాటల్లో డీఆర్ఎస్‌లోని "అంపైర్స్ కాల్" అనే నిబంధనపై కూడా అసంతృప్తి వ్యక్తమైంది. "అంపైర్స్ కాల్" అనేది ఫీల్డ్ అంపైర్ నిర్ణయానికి అనుకూలంగా ఉండే ఒక నియమం. ఇది కొన్నిసార్లు వివాదాలకు దారి తీస్తుంది.సునీల్ గవాస్కర్ డీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ పలు సందర్భాల్లో ఈ టెక్నాలజీపై ఆయన తన సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా, బ్యాటర్లు అవసరం లేకపోయినా డీఆర్ఎస్‌ను వినియోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది అంతర్జాతీయ క్రికెట్. ఈ విషయం మీకు తెలియకపోవచ్చు.. స్కూల్ క్రికెట్ కాదు" అంటూ ఒకానొక సందర్భంలో వ్యాఖ్యానించారు. క్రికెట్‌లో నిర్ణయాలను మరింత ఖచ్చితంగా చేయడానికి డీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని సందర్భాల్లో డీఆర్ఎస్ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ, హాక్-ఐ వంటివి చూపించే ఫలితాలు కొన్నిసార్లు ప్రేక్షకులకు, ఆటగాళ్లకు, విశ్లేషకులకు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు డీఆర్ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తడం, ఈ టెక్నాలజీ విశ్వసనీయతపై పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. టెక్నాలజీని మెరుగుపరచడం, దానిలో పారదర్శకతను పెంచడం ద్వారా మాత్రమే దీనిపై పూర్తి నమ్మకాన్ని కల్పించగలరు. లేకపోతే, ఆటలో ఉత్కంఠతను పెంచే బదులు, వివాదాలను సృష్టించే సాధనంగానే డీఆర్ ఎస్ మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# బాల్ షేపవుట్ పై నేనేం వ్యాఖ్యానించలేను

### భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా



తాజా ఇంగ్లాండ్ పర్యటనలో ఒక ఇష్యూ అటు ఇండియాను, ఇటు ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆట మధ్యలోనే బాల్ పాడవడం, దాన్ని మార్చడం కోసం అంపైర్లతో చర్చించడం ఇరుజట్ల ఆటగాళ్లు రెగ్యులర్ గా చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలా పరిస్థితి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా కొత్త బంతి కూడా పది ఓవర్లు వేసిన తర్వాత కూడా షేప్ ఔట్ అయిపోవడం, అంపైర్ల తమ దగ్గరున్న పరికరాల ద్వారా దాన్ని పరీక్షించడం నిత్య కృత్యంగా అవుతోంది. తాజాగా దీనిపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా వ్యాఖ్యానించాడు. బంతి ఇలా తరచూ షేపవుట్ అవడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అయితే తెలివిగా దీనిపై నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా, బంతి షేపౌట్ కావడంపై మాత్రం చురకలు అంటించాడు. బంతి ఇలా తరచూ ఇబ్బంది పెడుతుందని చెప్పి, ఐసీసీ ఆగ్రహానికి గురికానని బుమ్రా చెప్పుకొచ్చాడు. తాను చాలా కష్టపడి, బౌలింగ్ చేస్తున్నానని, ఇలా బంతి షేపౌట్ పై వ్యాఖ్యలు చేసి, మ్యాచ్ ఫీజులో కోత విధించుకోవడం తనకిష్టం లేదని వ్యాఖ్యానించాడు. అయితే బంతి రూపురేఖల వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా కూడా అలాగే బౌలింగ్ చేస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా కొన్ని సార్లు అంపైర్లను సంప్రదిస్తే వేరే బంతి ఇస్తున్నారని, మరికొన్నిసార్లు మాత్రం.. కొత్త బంతి లభించడం లేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా బంతి మార్పు తన చేతిలో లేదని, తను మాత్రం మంచి బౌలింగ్ తో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఇక మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో తను రెండు వికెట్లు తీయడం వెనక బుమ్రా కృషి ఉందని తెలుగు కుర్రాడు నితీవ్ రెడ్డి వ్యాఖ్యనించగా, దాన్ని సున్నితంగా బుమ్రా తోసి పుచ్చాడు. తాను దీనిపై ఏం సలహాలు ఇవ్వలేదని, ఇప్పటి యువతరం కుర్రాళ్లు చాలా ఉత్సాహంగా అన్నీ నేర్చుకుంటున్నారని ప్రశంసించాడు. నిజానికి తనంతట తానుగా మధ్యలోకి వెళ్లి ఎవరికీ సలహాలు ఇవ్వబోనని, ఎందుకంటే తన బౌలింగ్ శైలి, లైన్ అండ్ లెంగ్త్ డిఫరెంట్ గా ఉంటాయని చెప్పుకొచ్చాడు. అయితే ఎవరైనా సాయం కోసం మాత్రమే కచ్చితంగా హెల్ప్ చేస్తానని, వాళ్లను గైడ్ చేసేందుకు సదా సిద్ధంగా ఉంటానని చెప్పుకొచ్చాడు. ఇక రెండో రోజు కూడా రెండసార్లు ఇండియా కెప్టెన్ శుభమాన్ గిల్ అంపైర్లతో వాదనకు దిగాడు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా బంతి షేపవుట్ కావడంపై అంపైర్లతో చర్చలు చేశారు. బంతి త్వరగా పాడవడంపై పలువురు మాజీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగా, ఇండియా కూడా సరిగ్గా అదే స్కోరుకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 2/0 చేసింది.



## విడాకులు తీసుకుంటున్న

# సైనా నెహ్వాల్

మరో స్టార్ సెలబ్రిటీ కపుల్ విడాకులు తీసుకుంటోంది. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. కశ్యప్, తాను విడాకులు తీసుకుంటున్నామని సైనా నెహ్వాల్ తన సోషల్ మీడియాలో ఈ విషయాన్ని తెలియజేశారు. బ్యాడ్మింటన్ కోర్టులో వీరిద్దరి ప్రేమ కథ ప్రారంభమైంది. వీరిద్దరూ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో కలిసి శిక్షణ పొందారు. అకాడమీలో మొదలైన వీరి పరిచయం స్నేహంగా మారింది. అది ప్రేమగా మారి పెళ్లిపీటలెక్కింది. తమ విడాకుల ప్రకటనతో అభిమానులకు సైనా, కశ్యప్ షాకిచ్చారు.బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక నోట్ షేర్ చేశారు. "జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు దారుల్లో నడిపిస్తుంది. చాలా ఆలోచించిన తరువాత నేను, నా భర్త పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయం తీసుకున్నాం. మేము ఒకరికొకరు పరస్పరం మానసిక ప్రశాంతతతో పాటు ఎంతో అభివృద్ధి చెందాలని, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షిస్తున్నాం. ఇప్పటివరకూ ఉన్న చిరస్మరణీయ క్షణాలకుగానూ కృతజ్ఞతలు. మంచి భవిష్యత్తు ఉండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ' సైనా పోస్ట్ చేశారు. ఈ కీలక సమయంలో మమ్మల్ని అర్థం చేసుకోవాలని, మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండాలని సైనా నెహ్వాల్ కోరారు. సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ లు డిసెంబర్ 14, 2018 న ఘనంగా వివాహం చేసుకున్నారు. హర్యానాలోని హిసార్‌లో జన్మించిన సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ కంటే 3 సంవత్సరాలు చిన్నది. పెళ్లి సమయంలో పారుపల్లి కశ్యప్ వయసు 31 సంవత్సరాలు, కాగా సైనా నెహ్వాల్‌కు 28 ఏళ్లు. పెళ్లి తరువాత సైనా రాజకీయాల్లోకి కూడా ప్రవేశించింది. ఆమె 2020లో బీజేపీ పార్టీలో చేరడం తెలిసిందే. సైనా నెహ్వాల్ 15 సంవత్సరాల వయస్సులో 2005లో ఆసియా టోర్నమెంట్‌ను గెలుచుకుంది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో ఆమె బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించింది. ఇది ఒలింపిక్స్‌లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన. సైనా నెహ్వాల్ తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్‌లో 3 స్వర్ణ పతకాలు గెలుచుకోగా.. ఇందులో 2 మహిళల సింగిల్స్, ఒకటి మిక్స్‌డ్ డబుల్స్‌లో సాధించింది.2015లో, సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్‌లో నెంబర్ వన్ స్థానాన్ని పొందిన మొదటి భారతీయ మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. పారుపల్లి కశ్యప్ విషయానికి వస్తే, అతను 2014 గ్లాస్గో కామన్వెల్త్‌లో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. పారుపల్లి కశ్యప్ 2013లో తన కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించాడు. కెరీర్ బెస్ట్ ఆరవ స్థానానికి చేరుకున్నాడు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరోన్



ఐపీఎల్ 2026 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ సమయాత్తమవుతోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎదురైన ఘోర పరాజయాల నేపథ్యంలో జట్టు ప్రక్షాళనపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బౌలింగ్ కోచ్‌ను మార్చింది. జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను తప్పించి కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. ఈ విషయాన్ని సోమవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'మా కోచింగ్ విభాగానికి ఆజ్యం తోడైంది. మా కొత్త బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్‌కు స్వాగతం'అని సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్వీట్ చేసింది. జార?ండ్‌కు చెందిన వరుణ్ ఆరోన్..అత్యంత వేగవంతమైన బౌలర్‌గా గుర్తింపు పొందాడు. 2011-2015 మధ్య భారత్ తరఫున 9 వన్డేలు, 9 టెస్టులు ఆడిన వరుణ్ ఆరోన్..29 వికెట్లు తీసాడు. వేగం అతని ప్రధాన బలం అయినప్పటికీ, తరచుగా గాయాల బారిన పడటం వరుణ్ ఆరోన్ కెరీర్‌పై ప్రభావం చూపింది.ఐపీఎల్‌లో 59 మ్యాచ్‌లు ఆడిన వరుణ్ ఆరోన్ 8.94 ఎనానమీతో 44 వికెట్లు పడగొట్టాడు. 2011లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన వరుణ్ అరోన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (2014-2016), కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) (2017), రాజస్థాన్ రాయల్స్ (2019-2020), గుజరాత్ టైటాన్స్ (2022) జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. తన చివరి ఐపీఎల్ మ్యాచ్‌ను 2022లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడాడు. ఆ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన అతను కామెంటేటర్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఎమ్ఆర్ఎఫ్ పేస్ ఫౌండేషన్‌లో యువ పేసర్లకు వరుణ్ ఆరోన్ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇది తప్పా కోచ్‌గా అతనికి ఎలాంటి అనుభవం లేదు.వరుణ్ ఆరోన్ నియామకంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సరైన ఎంపిక అంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. బౌలర్‌గానే వరుణ్ ఆరోన్ రాణించలేదని, కోచ్‌గా ఏం చేస్తాడని కొందరు విమర్శించగా.. ఇండియన్ కోచ్‌ను తీసుకోవడం మంచి నిర్ణయమని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా డానియల్ వెటోరి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.

# అలనాటి నటి బి.సరోజాదేవి కన్నుమూత


### తెలుగులో అగ్రహీరోలతో నటించిన సరోజ




మరో తార రాలిపోయింది. ఒక్కరోజు తేడాతో కోట జ్ఞాపకాలను మరువకుండానే నటి బి. సరోజాదేవి కన్నుమూశారు. సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసులోనే చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు. 1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో చిత్రసీమలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య 29 ఏళ్ల పాటు- వరుసగా 161 సినిమాల్లో లీడ్‌రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

# ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

### కన్నప్ప బ్యూటీ నటి ప్రీతి ముకుందన్.



ఇటీవల వచ్చిన 'కన్నప్ప'తో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని అన్నారు.కన్నప్ప లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో (సశశిరశ) కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివిటీ- ఉంటు-ంది. ఆయన ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా స్పష్టంగా కనిపించింది. నిజ జీవితంలోనూ ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. ఆయన పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ సాధారణంగా ఉంటారు. ఎవరినీ చిన్నచూపు చూడరు. సెట్‌లో అందరినీ గౌరవిస్తారు' అని ప్రీతి ముకుందన్ చెప్పారు.

మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప'లో ప్రభాస్ రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. వీరిద్దరి మధ్య సంభాషణలు సినిమాకే హైలైట్‌గా నిలిచి ఆకట్టు-కున్న విషయం తెలిసిందే. ఇక 'ఓం భీమ్ బుష్'తో టాలీవుడ్‌కు పరిచయమైన ప్రీతి ముకుందన్ 'కన్నప్ప'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం 'మైనే ప్యార్ కియా'లో నటిస్తున్నారు. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం ఆగస్టు 29న విడుదల కానుంది.

# హనీతో మళ్లీ మొదలైన ప్రయాణం


### : నవీన్ చంద్ర



'అందాల రాక్షసి' తో తెలుగు తెరకు పరిచయం అయిన టాలెంటెడ్ హీరో నవీన్ చంద్ర. తన నటనతో మెప్పించినప్పటికీ, కమర్షియల్ హిట్లు- మాత్రం కొంత కాలంగా దక్కడం లేదు. అయినా కూడా, ఆయన వినూత్న కథలను ఎంచుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. వరుస పెట్టి త్రిల్లింగ్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా, సైకలాజికల్ థ్రిల్లర్ 'హనీ' సినిమా ద్వారా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే నవీన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అవుతుంది. మా ప్రయాణం త్వరలో ప్రారంభం..' అంటూ ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు. దీంతో కొంతమంది నెటిజన్లు అతను కొత్తగా ప్రేమలో పడ్డ డేమోనని అనుకున్నారు. కానీ తీరా విషయం తెలిసి నవీన్ కొత్త సినిమా ప్రమోషన్ మట్టేనని తెలిసి కొంతమంది నిరాశ కూడా వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పలాస 1978' తో విమర్శకుల ప్రశంసలు పొందిన కరుణ కుమార్, ఈసారి భావోద్వేగాలు, మానసిక సంఘర్షణ మధ్య నడిచే గాఢమైన కథతో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, రవి పీతలతో కలిసి శేఖర్ స్టూడియో బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సంగీతం అజయ్ అరసాడ అందించగా, దివ్య పిళ్ళై, దివి వడ్లమణి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు- నవీన్ అధికారికంగా ప్రకటించారు.

# హరిహరవీరమల్లు రన్‌టైమ్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'హరి హర వీరమల్లు'. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన హరిహర వీరమల్లు థియేట్రికల్ -ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. మొత్తం 162 నిముషాల అనగా రెండు గంటల 42నిమిషాల రన్ -టైమ్ తో యూ/ఏ సర్టిఫికెట్ తో ఫైనల్ వర్షన్ ను లాక్ చేసారని సమాచారం. సినిమా వీక్షించిన సెన్సార్ టీమ్ నుండి హరిహర టీమ్ కు ప్రశంసలు లభించాయి. చారిత్రక నేపథ్యాన్ని చక్కగా చుపించారని దర్శకుడిని అభినందించారని తెలుస్తోంది. చాలా కాలంగా పవర్ స్టార్ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఆయన ఫ్యాన్స్ కు హరిహర ఓక ఫీస్ట్ లా ఉండబోతుందని యూనిట్ బలంగా నమ్ముతోంది. నేడు సెన్సార్ టీ-మ్ అభినందించడంతో వారి నమ్మకం రెట్టింపైంది. ఇదే జోష్ లో హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్ కు సన్నాహకాలు చేస్తున్నారు. అందుకోసం వైజాగ్ వేదిక కాబోతుంది. ఈ నెల 20న హరిహర ప్రీ రిలీజ్ వేడుకకు ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రాజామౌళి ముఖ్య అతిథిగా రానున్నారు.



# సినీ పరిశ్రమలో విషాదం.. షూటింగ్‌లో స్టంట్‌మ్యాన్ మృతి




చెన్నై: తమిళ సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సీన్ చిత్రీకరణలో స్టంట్ మ్యాన్ ఎస్ఎమ్ రాజు ప్రాణాలు కోల్పోయారు. పా రంజిత్ దర్శకత్వంలో ఆర్య నటిస్తున్న 'వెట్టువమ్' సినిమా షూటింగ్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం (జూలై 13) కారు స్టంట్ చేస్తున్న సమయంలో రాజు గుండెపోటుకు గురయ్యారు. వెంటనే రాజుని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.రాజు మృతికి తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు నటులు సంతాపం తెలియజేశారు. ఆయనతో కలిసి పలు చిత్రాల్లో కలిసి పని చేసిన హీరో విశాల్.. రాజు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజు కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరో స్టంట్ మాస్టర్ సిల్వ కూడా రాజు మరణానికి సానుభూతి తెలియజేశారు.